నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
శుక్రవారం | 20 జూన్ 2025
పేజీలు 8



## నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన
# ఫ్రీజర్లకు మరమ్మతులు



**రాజంపేట, మేజర్ న్యూస్:** పెద్దా ఆసుపత్రికి పెద్ద సమస్య అనే సూర్య దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందన లభించింది. పార్లమెంట్ కేంద్రమైన రాజంపేటలో 100 పడకల ఆసుపత్రిలో ప్రమాద వశాత్తు మరణించిన మృతదేహానికి భద్రపరిచే ఫ్రీజర్ లేకపోవడం తో పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంగళవారం ప్రచురితమైన సూర్య దినపత్రికలో స్పందన లభించి రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో భారీ ఫ్రీజర్లకు మరమ్మతులు చేయించారు. బాడీ ఫ్రీజర్ బాక్స్ లను ఉపయోగించుకోనున్నారు. దీంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే రాజంపేట చుట్టుపక్కల ప్రాంతాలకు కూడా బాడీ ఫ్రీజర్లు మృతదేహాలను భద్రపరచడానికి ఉపయోగించుకోనున్నారు. రాజంపేట నియోజకవర్గం సంబంధించి గ్రామీణ ప్రాంతాలలో ఫ్రీజర్ బాక్స్ లు లేకపోవడంతో రాజంపేట ప్రభుత్వాసుపత్రిలో బాడీఫ్రీజర్‌లే ఉపయోగించుకొనున్నారు. ఇంకా, కొన్ని చోట్ల మృతదేహాలను భద్రపరచడానికి డబ్బులు డిమాండ్ చేసిన సంఘటనలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. కాబట్టి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థలు దాతలు ఎవరైనా వాటిని ఏర్పాటు చేస్తే పేద ప్రజలకు ఉపయోగకరమని మేధావుల అభిప్రాయపడుతున్నారు.





# ప్రజల మనిషి.. కార్యకర్తల ఆశాజ్యోతి జగన్ మోహన్ రాజు

**వీరబల్లి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని పటిష్టం చేయడానికి, కార్యకర్తల్లో ఉత్సాహం నింపడానికి, నియోజకవర్గ అభివృద్ధికి కొత్త ఊపిరిపోయడానికి టీడీపీ అధిష్టానం ఒక దూరదృష్టితో కూడిన నిర్ణయం తీసుకుంది. గత టీడీపీ మహానాడులో ప్రకటించిన విధంగా, నిస్వార్థసేవకుడిగా ప్రజల మన్ననలు పొందిన జగన్ మోహన్ రాజుని రాజంపేట నియోజకవర్గానికి తాత్కాలిక ఇంఛార్జిగా నియమించింది. జగన్ మోహన్ రాజు పార్టీపట్ల, ప్రజలపట్ల అచంచలమైన నిబద్ధత కలిగిన వ్యక్తిగా అందరికీ సుపరిచితం. ఏ పదవిలో లేకపోయినా, ఎలాంటి అధికారిక క్యాడర్ అండ లేకపోయినా, గతంలో కూడా ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, వారికి అందుబాటులో ఉంటూ ఆయనచేసిన కృషి అభినందనీయం. ఆయన సేవానిరతి, చిత్తశుద్ధి ప్రజల్లో ఆయనపై చెక్కుచెదరని విశ్వాసాన్ని కలిగించాయి. జగన్ మోహన్ రాజు నాయకత్వంలో రాజంపేట నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన వ్యక్తిగతంగా శ్రద్ధ తీసుకున్నారు. అంతేకాకుండా, నియోజకవర్గంలో గతంలో నెలకొన్న అంతర్గత విభేదాలను పరిష్కరించడంలో జగన్‌మోహన్‌రాజు అసమాన నైపుణ్యాన్ని ప్రదర్శించారు. తన సంయమనం, అందరినీ కలుపుకొనిపోయే తత్వంతో, పార్టీలోని వివిధ వర్గాలను ఒకే తాటిపైకి తీసుకువచ్చారు. ఆయన నాయకత్వంలో, పార్టీ క్యాడర్ మొత్తం ఒకే మాటపై నిలిచి, నియోజకవర్గ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేయడానికి ఏకగ్రీవంగా అంగీకరించింది. ఆయన సమన్వయ సామర్థ్యం, అందరినీ కలుపుకొనిపోయే తత్వం పార్టీకి కొత్త బలాన్నిచ్చాయి.

**నాయకుడిలా కాదు.. కార్యకర్తలా..**

జగన్ మోహన్ రాజు గొప్పతనం ఏంటంటే, ఆయన కేవలం నాయకుడిగా కాకుండా, ఒక సాధారణ కార్యకర్తగా అందరితో కలిసిపోతారు. పార్టీ పనులను పంపిణీ చేయడంలో ఎవరికీ ఎలాంటి వివక్ష చూపకుండా, అందరినీ సమానంగా చూస్తూ, వారి సామర్థ్యానికి తగ్గట్టుగా బాధ్యతలను కేటాయించారు. ఇది పార్టీలో మరింత ఐకమత్యాన్ని పెంచింది. ప్రతి టీడీపీ కార్యకర్తతోనూ ఆయన స్వయంగా మాట్లాడి, వారి కష్టసుఖాలను తెలుసుకుంటారు. ప్రతి కార్యకర్తనూ తన కుటుంబ సభ్యుడిగా చూసేవిధానం పార్టీ శ్రేణుల్లో అపారమైన విశ్వాసాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపింది. ప్రజల ఆశీస్సులు, మిగతా 2లో

# దీర్ఘాయుష్మాన్ భవ...

**- తేజేశ్వర్ నాయుడును ఆశీర్వదించిన చమర్తి,,,**
**- ఘనంగా పుట్టినరోజు వేడుకలు,,,**
**- హాజరైన నాయకులు,,,**

**సిద్ధవటం,మేజర్ న్యూస్:** దీర్ఘాయుష్మాన్ భవ అంటూ చిన్నారి తేజేశ్వర్‌ను రాజంపేట టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆశీర్వదించారు. సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో సీనియర్ జర్నలిస్ట్ నగేష్ నాయుడు, తమ్ముడు నాగేంద్ర, లక్ష్మీ ప్రసన్న దంపతుల కుమారుడు తేజేశ్వర్ నాయుడు మొదటి జన్మదిన వేడుకలలో టీడీపీ రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పాల్గొని బాబును ఆశీర్వదించి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని ఆశీస్సులు తేజేశ్వర్ నాయుడుకు నిండుగా ఉండాలని దీవించడం మిగతా 2లో







## ప్రపంచానికి యోగాను పరిచయం చేసిన
# ఘనత భారతీయులదే...



**- యోగా జిల్లా ప్రజల నిత్యజీవితంలో ఒక భాగం కావాలి**
**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వెల్లడి**
**- ఆంధ్రఊటీ హార్సిలీహిల్స్‌లో ఘనంగా యోగా కార్యక్రమం**

యోగా నిత్యజీవితంలో ఒక భాగం కావాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. యోగాంధ్ర - 2025 జిల్లాస్థాయి కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం ప్రముఖ పర్యాటక కేంద్రం ఆంధ్ర ఊటీ అని పిలవబడే హార్సిలీహిల్స్‌లోని గవర్నర్ మిగతా 2లో

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగ అని,అన్నమయ్య జిల్లాలోని ప్రతి వ్యక్తికి



## మహిళల భద్రతకు శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమం




**రాజంపేట, మేజర్ న్యూస్:** మహిళల భద్రతకు శక్తి యాప్ రక్షణ కవచం లాంటిదని పోలీసులు విద్యార్థులకు మహిళలకు సూచించారు. జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు గురువారం రాజంపేట సబ్ డివిజన్లోని పలు పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులతో పాటు, మహిళలకు శక్తి యాప్ పై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించి శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ ఎస్. ఖాసీమ్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా మహిళల భద్రతకు శక్తి యాప్ ద్వారా శక్తి టీం బృందాలు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రస్తుతం పాఠశాలలు, కళాశాలలు ప్రారంభం కావడంతో శక్తి యాప్ యొక్క అవశ్యకత, ప్రాధాన్యత శక్తి అప్ ద్వారా అందించే సేవలను విద్యార్థినిలకు అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలోని పలు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్ లు, అంగన్వాడి కేంద్రాలు ఇతర ప్రదేశాలలో శక్తి టీం సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ శక్తి యాప్ డౌన్ లోడ్ చేయించి యా పల్ల విద్యార్థులకు రక్షణ భద్రత ఉంటుందని ప్రతి ఒక్కరు శక్తి యాప్ ను ఫోన్లో నిక్షిప్తం చేసుకొని రిజిస్ట్రేషన్ కావాలని శక్తి బృందాలు తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా 100,112 మరియు ఎస్ఓఎస్ బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని, పోలీసు సేవలను మహిళలకు మరింత చేరువ చేసేందుకు శక్తి వాట్సాప్ నెంబర్ 7993485111 ను కూడా అందుబాటులోకి తేవడం జరిగిందని తెలియజేశారు. మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సహాయం అందించేందుకు శక్తివక ఆయుధంగా పనిచేస్తుందన్నారు. కావున ప్రతి ఒక్క మహిళ, విద్యార్థులు మొబైల్లో శక్తి యాప్ను డౌన్లోడ్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.





## దీర్ఘాయుష్మాన్ భవ...

**(మొదటి పేజీ తరువాయి)**జరిగింది. వేడుకల్లో మండల తెలుగుదేశం అధ్యక్షులు మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ దశరథ రామానాయుడు, కాడే శ్రీనివాసు నాయుడు, ప్రతాప్ నాయుడు, నాగం నరసింహ రెడ్డి,పి వెంకటరమణా నాయుడు, రాజేంద్రప్రసాద్ యాదవ్, గాలి సుబ్బయ్యయాదవ్, వెంకటరమణ నాయుడు,సుబ్రమణ్యం నాయుడు, నందలూరు క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, దినేష్, హరినాథ్ రెడ్డి, భాకరాపేట యూత్, యువకులు,నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజల మనిషి, కార్యకర్తల ఆశాజ్యోతి! జగన్ మోహన్ రాజు

**(మొదటి పేజీ తరువాయి)**పార్టీ శ్రేణుల ఐక్యతతో, జగన్ మోహన్ రాజు నాయకత్వంపై ప్రజలు పూర్తి విశ్వాసం ఉంచారు. ఆయనను తమ నాయకుడిగా ఆదరించి, ఆయన సారథ్యంలో రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. గత కొన్నేళ్లుగా రాజంపేట నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలకు జగన్ మోహన్ రాజు నాయకత్వంలో ఖచ్చితంగా పరిష్కారం లభిస్తుందని ప్రజలు ఆశిస్తున్నారు. ఆయన ప్రజల్లో ఒకరిగా కలిసిపోయి, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటారని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని టీడీపీ శ్రేణులు నమ్మకంతో ఉన్నాయి. జగన్ మోహన్ రాజు నియామకం రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందని, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం సాధించడానికి ఇది ఒక కీలక ముందడుగు అవుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆయన నాయకత్వంలో రాజంపేట నియోజకవర్గం అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కాలని, ప్రజల ఆశలను ఆయన నెరవేరుస్తారని ఆశిద్దాం.

## అన్నమాచార్య యూనివర్సిటీకి మూడు సంవత్సరాల ఎల్ఎల్బి కోర్సుకు అనుమతి



**రాజంపేట,మేజర్ న్యూస్:** బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (BCI) అన్నమాచార్య యూనివర్సిటీ, రాజంపేటకు మూడు సంవత్సరాల ఎల్.ఎల్.బి డిగ్రీ కోర్సు ప్రారంభించేందుకు అనుమతి మంజూరు చేసింది. ఈ అనుమతి ప్రకారం, 2025-26 విద్యా సంవత్సరానికి ఒక సెక్షన్‌లో 60 మంది విద్యార్థులు ప్రవేశించేందుకు అవకాశం కల్పించబడింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఛాన్సలర్ డా. సి. గంగిరెడ్డి మాట్లాడుతూ, "మన యూనివర్సిటీకి మరో గొప్ప గుర్తింపు (Feather in the cap) లభించింది," అని హర్షం వ్యక్తం చేశారు. ప్రో ఛాన్సలర్ శ్రీ సి. అభిషేక్ రెడ్డి గారు ఈ అనుమతిని పొందడంలో కృషి చేసిన లా డిపార్ట్‌మెంట్ బృందాన్ని ప్రశంసించారు. ఇది యూనివర్సిటీ అభివృద్ధిలో కీలకమైన ముందడుగు అని అభిప్రాయపడ్డారు.వైస్ ఛాన్సలర్ డా. ఈ. సాయిబాబా రెడ్డి మాట్లాడుతూ, "ఈ ప్రాంతంలో ఇదే తొలి మూడు సంవత్సరాల ఎల్.ఎల్.బి కోర్సు. ఇప్పుడు విద్యార్థులు న్యాయ విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇది స్థానిక విద్యార్థులకు ఒక గొప్ప అవకాశంగా నిలవనుంది. ప్రస్తుతం లా కోర్సు అత్యంత ప్రముఖమైన కోర్సులలో ఒకటి, కావున ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి" అని అన్నారు.

## లక్కాకుల శ్రీనివాసులు పెద్దకర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు:ఈరోజు మధ్యాహ్నం మైసూరువారిపల్లి గ్రామంలో లక్కాకుల శ్రీనివాసులు పెద్దకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇంచార్జి మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, సర్పంచ్ హరికృష్ణ రెడ్డి, ఎంపీటీసీ మహేష్ రెడ్డి,నందభాల, వెంకట్ రెడ్డి,రాజబోయిన కిరణ్ తదితరులు పాల్గొని ఆయనకు నివాళులర్పించారు.



# ప్రపంచానికి యోగాను పరిచయం చేసిన ఘనత భారతీయులదే



**(మొదటి పేజీ తరువాయి)**బంగ్లా సమీపంలోని పార్కులో పర్యాటకశాఖ,జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్,మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘస్వరూప్,జిల్లా అధికారులు తదితరులతో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జ్యోతి ప్రజ్వలన చేసి యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా మరియు రాష్ట్రంలోనే ఎత్తైన ప్రాంతమైన హార్సిలీహిల్స్ లో దాదాపు 1000 మందితో మనం ఈరోజు యోగ నిర్వహించడం జరిగిందని,మన జిల్లాలో ఉన్నటువంటి అత్యంత సందర్శనీయ ప్రాంతమైన హార్సి లీహిల్స్ యోగా కార్యక్రమం నిర్వహించడం ఆనందించదగ్గ విషయమన్నారు. మన అన్నమయ్య జిల్లాలో మొట్టమొదటి కార్యక్రమం మదనపల్లిలో మొదలుపెట్టి చిట్టచివరి ఈవెంట్ టూరిస్ట్ ప్రాంతం ఆయన హార్సిలీహిల్స్ నందు జరుపుకుంటున్నామని,21వ తారీకు రాయచోటిలో 5000 మందితో నిర్వహిస్తూనే మన జిల్లా వ్యాప్తంగా అన్ని హ్యాబిటేషన్స్,అన్ని గ్రామాల్లో ఈనెల 21వ తారీకు ప్రత్యక్షంగా యోగ నిర్వహించబోతున్నామని ఆరోజు వైజాగులో ప్రధానమంత్రి మోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రత్యక్షంగా అక్కడ ఐదులక్షల మంది రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మందితో మనం యోగ నిర్వహించి,మన దేశం ప్రపంచానికి అందించినటువంటి అత్యంత ప్రాచీనమైన ఈ యోగా యొక్క ప్రాముఖ్యతని తెలియజేస్తూ ప్రపంచ రికార్డును స్థాపించబోతున్నామన్నారు.ప్రజల నిత్యజీవితంలో యోగాను భాగస్వామ్యం చేసుకోవాలని దాని ద్వారా శారీరక మానసిక మరియు ఆధ్యాత్మిక పరిణితి సాధించవచ్చన్నారు.ఇందులో భాగంగా మొదట ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై విద్యార్థి కాన్సెప్ట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ బి.కొత్తకోట,లావణ్య డాన్స్ అకాడమీ మదనపల్లి, తదితరులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.అనంతరం యోగా శిక్షకుల ఆధ్వర్యంలో దాదాపు 45 నిమిషాలు పాల్గొన్న వారందరూ యోగాసనాలు వేయడం జరిగింది.ఈ యోగ కార్యక్రమాన్ని నిర్వహించడానికి సహకరించిన జాయింట్ కలెక్టర్,సబ్ కలెక్టర్ జిల్లా ఉన్నతాధికారులు,యోగా గురువులకు, ఉద్యోగులకు,మండలం మొత్తం నుంచి వచ్చినటువంటి ఆయా గ్రామాల ప్రజలకి,ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్,మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్,డిఆర్డిఏ పిడి సత్యనారాయణ,ఏడి సర్వేయర్ భరత్ కుమార్,జిల్లా పర్యాటక అధికారి నాగభూషణం,జి.ఎస్.డబ్ల్యూ ఎస్ లక్ష్మీపతి,తహసిల్దార్ భావజాన్,ఎంపీడీవో కృష్ణవేణి,ఎంఈఓ రెడ్డి శేఖర్,మండల అధికారులు,డిఆర్డిఏ వెలుగు మహిళా సమాఖ్యలు,సంఘ సభ్యులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## యోగా చేసి ఆరోగ్యానికి రక్షణ పొందండి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ యోగ చేయడం ద్వారా వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని వీఆర్వో సృజన అన్నారు. మండలంలోని రాఘవ రాజు పురం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయం వద్ద విఆర్ఓ సృజని ఆధ్వర్యంలో గ్రామస్తులతో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సృజన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రతిరోజు ఉదయం అరగంట సమయం కేటాయించి యోగ చేయడం ద్వారా ఆరోగ్యకరంగా ఉండవచ్చునని అన్నారు. ఈనెల 21వ తేదీన జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ యోగ చేయాలని ఆ సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నిమ్మకాయల మోహన్ రెడ్డి, కంభం వెంకట సుబ్బారెడ్డి,డి శివారెడ్డి,సుంకర సుబ్బరాయుడు,సిరిపిరెడ్డి అపర్ణ,జ్యోతి,వీఆర్ఏ కుమార్ మహిళలు పాల్గొన్నారు.

## మండలంలో రేషన్ డీలర్లు బాధ్యతగా నిర్వర్తించాలి

**-తహసీల్దార్ అమర్నాథ్**



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు మండలంలోని రేషన్ దుకాణ యజమానులు వినియోగ దారుల పట్ల బాధ్యతగా పనిచేయాలని రైల్వేకోడూరు తాసిల్దార్ అమర్నాథ్ అన్నారు. గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో డీలర్లతో ముఖాముఖి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రామనాథ్ మాట్లాడుతూ మండలంలో ఉన్న రేసిన డీలర్లు పూర్తిగా వినియోగదారుల పట్ల బాధ్యతగా పనిచేసే ఆటు ప్రభుత్వానికి, వినియోగదారులకు మంచి పేరు తేవాలని ఆయన సూచించారు. ఏమైనా ఏమైనా చిన్న సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని అమర్నాథ్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిటి, ఆర్ ఐ లక్ష్మీదేవి, డీలర్లు రాజ మాణిక్యం కలపాటి శ్రీధర్, బచ్చు కుమార్, రాజు రవికుమార్, ప్రకాశం,తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లెకు విచ్చేసిన ఆల్ ఇండియా వాక్ యువకుడు నగేష్

**- సంఘీభావం తెలిపిన హెల్పింగ్ మైండ్స్ బృందం**

**- బెట్టింగులకు యువత దూరంగా ఉండాలని సూచన**

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** బెట్టింగ్ యాప్స్ కు వ్యతిరేకంగా ఆల్ ఇండియా వాక్ చేపట్టిన యువకుడు నగేష్ మదనపల్లెకు వచ్చిన సందర్భంగా సంఘీభావం తెలుపుతూ దుశ్శాలువ కప్పి,మొక్క అందించి హెల్పింగ్ మైండ్స్ బృందం ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఓవర్ వాక్ చేపట్టిన నగేష్ మాట్లాడుతూ యువత బెట్టింగ్ యాప్స్ ద్వారా తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వారిలో చైతన్యం కలిగించడానికి వాక్ చేస్తూ నేడు మదనపల్లికి విచ్చేయడం జరిగిందని,తనకు మద్దతు తెలుపుతూ స్వాగతం పలికిన హెల్పింగ్ మైండ్స్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ విలాసవంతమైన జీవితాలకు అలవాటు పడి క్రికెట్ బెట్టింగ్స్,బెట్టింగ్ యాప్స్ ద్వారా చాలామంది యువత ఆత్మహత్యలు చేసుకుని తమ జీవితాలను నాశనం చేసుకున్నారని,వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని,యువత ఇకనైనా మేలుకొని బెట్టింగ్ యాప్స్ కు దూరంగా ఉండాలని,చక్కగా చదువుకొని బంగారు భవిష్యత్తు కలిగి ఉండాలని దేశానికి మంచి పేరు తీసుకుని రావాలని కోరారు.ఆల్ ఇండియా ఓవర్ వాక్ చేపట్టిన నగేష్ ని అభినందిస్తూ తన ఆశయానికి హెల్పింగ్ మైండ్స్ పూర్తి మద్దతునిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు కమ్మల ఆనంద్,చరణ్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





## సచివాలయం ఉద్యోగుల బదిలీల జీవో నెంబరు-5ను రద్దుచేయాలి





**- గ్రామ,వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ సమాఖ్య డిమాండ్**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** గ్రామ,వార్డ్ సచివాలయం ఉద్యోగులకు బదిలీలు మరియు రేషనిలైజెషన్ కోసం విడుదల చేసిన జీవో నెంబర్ – 5ను రద్దు చేయాలనీ కోరుతూ మదనపల్లి మునిసిపల్ కమిషనర్ కే.ప్రమీలకి గురువారం సచివాలయం ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ,వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గుడి నాగరాజ మరియు శరత్ లు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ జీవో వలన సచివాలయం ఉద్యోగులకు ఇబ్బందిగా మారిందనీ కావున దీనిని రద్దు చేయాలని కోరారు.ఈ ప్రక్రియ వలన సచివాలయం ఉద్యోగులు స్వంత మండలం మరియు మున్సిపాలిటీలలో ఉద్యోగం చేయకూడదని నిబంధన ఉందని దీని వలన సచివాలయం ద్యోగులకు చాలా ఇబ్బందిగా మారిందని తెలిపారు.సొంత మండలం, మున్సిపాలిటీలలోనే పోస్టింగ్స్ ఇవ్వాలని కోరారు.రేషనలైజషన్ ప్రక్రియ చేసిన తరువాతనే బదిలీలు చేయాలని కోరారు.రేషన్లైజషన్ అనేది ఎలా చేస్తారు,ఎవరిని చేస్తారు అనేది స్పష్టత లేకుండా జీవోను విడుదల చేశారని,దీని వలని సీనియారిటీ వాళ్లకు నష్టం జరుగుతుందినీ తెలిపారని,దీనిని సవరించాలని కోరారు.రేషనలైజేషన్ ప్రక్రియ తరువాత మిగులు ఉద్యోగులను ఎక్కడ నియమిస్తారో స్పష్టత ఇచ్చిన తరువాతనే బదిలీలు చేయాలని కోరారు.జాయినింగ్ తేదీ నుండి సర్వీసును పరిగణనలోకి తీసుకొని రెండు నొషనల్ ఇంక్రిమెంట్లను ఇవ్వాలని కోరారు,ఆలస్యంగా ప్రొబేషన్ ప్రకటించినందుకు 9 నెలలు కాలానికి అరియర్స్ మంజూరు చేయాలని కోరారు.అందరికి ప్రమోషన్ ఛానల్ కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగుల యూనియన్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి,శరత్ కుమార్ రెడ్డి,అభిషేక్ వినోద్ కుమార్,రాజారెడ్డి హేమలత,నందిని,ఆనంద,మునిస్వామి,హరి తదితరులు పాల్గొన్నారు.

## జనరంజక పరిపాలనకు 11 సంవత్సరాలు





**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా వికసిత భారతదేశపు అమృతకాలం సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికి 11 సంవత్సరాల కాలంలో ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా చేపట్టిన వివిధ కార్యక్రమాలు, దేశ ప్రగతికి మరియు రక్షణ, విద్యా, వైద్య రంగాల వృద్ధిలో ఎన్, డి , ఎ, ప్రభుత్వం అవలంబించిన విధానాలను గడప గడపకు చేరువ చేసే ప్రక్రియలో భాగంగా ఈరోజు రైల్వే కోడూరు పట్టణంలోని చిట్వేల్ రోడ్డు నందు గల ప్రభుత్వ హాస్పిటల్ పరిసర ప్రాంతంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కోకన్వీనర్ తోట శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు సాయం శ్రీధర్ అధ్యక్షతన, ముఖ్య అతిథులుగా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ మరియు రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు , జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్ , మరియు పర్యావరణ పరిరక్షణ కో కన్వీనర్ రామసుబ్బారెడ్డి , కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నారాయణ వర్మ , మరియు సీనియర్ నాయకులు బిజెపి శ్రేణులు ,కార్యకర్తలు మరియు పార్టీలకతీతంగా సామాన్య ప్రజలు ఇందులో భాగస్వాములు కావడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ మాట్లాడుతూ ఈ పదకొండు సంవత్సరాల లో ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన ప్రజల సంక్షేమంలో అనేక పథకాలు విద్యా ,వైద్య రంగాలలో విప్లవాత్మకమైనటువంటి మార్పులకు శ్రీకారం చుట్టిన పరిస్థితుల గురించి విపులంగా తెలియజేయడం జరిగింది .మరియు ప్రధాన వక్త అయినటువంటి నాగోతు రమేష్ నాయుడు మాట్లాడుతూ మన భారతదేశాన్ని ప్రపంచ పటంలో అగ్రగామిగా నిలబెట్టాలన్న ప్రధానమంత్రి యొక్క అకుంఠిత దీక్ష యొక్క ఫలితంగా ఇతర దేశాలతో దౌత్య సంబంధమైన విధానాల మీద మరియు ఈ దేశం యొక్క స్థిరత్వాన్ని సామాజిక సౌభ్రాతృత్వంకు ఆటంకం కలిగించే ఉగ్రవాద చర్యల మీద కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న విప్లవాత్మక నిర్ణయాల గురించి విపులంగా తెలియజేయడం జరిగింది . ఈ అభియాన్ కోకన్వీనర్ తోట శ్రీనివాసులు అందరి చేత వికసితభారత్ సంకల్ప సభ యొక్క ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ముగింపుగా మండల అధ్యక్షులు సాయం శ్రీధర్ మాట్లాడుతూ కార్యక్రమానికి విచ్చేసినటువంటి అశేష ప్రజానీకానికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మొక్కలు నాటడం

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరులో భారతీయ జనతా పార్టీ జాతీయ %ఽ% రాష్ట్ర కార్యాలయ సూచన మేరకు, మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా "వికసిత్ భారత్ సంకల్ప సభ" నిర్వహించడం జరిగింది.సిల్వర్ బెల్స్ పాఠశాలలో యోగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో మొక్కను నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్, జిల్లా కో కన్వీనర్ తోట శ్రీనివాసులు, జిల్లా కో కన్వీనర్ పులపత్తూరి రామసుబ్బారెడ్డి, మండల అధ్యక్షులు సాయం శ్రీధర్, సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థులే భావితరాల భవిష్యత్తుకు పునాదులు




**కలికిరి మేజర్‌న్యూస్:** విద్యార్థులే భావితరాల భవిష్యత్తుకు పునాదులు అని పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులకు విద్యా మిత్ర కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాసంస్కరణలో నూతన మార్పులు తీసు కొస్తూ,కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దాలనే లక్ష్యంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా ర్థులకు మంచి విద్యను అందిస్తూ వారి భవిష్యత్తుకు పునాది వేస్తున్నారని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు వెలుగు బాట చూపిన సర్వేపల్లి రాధా కృష్ణన్ (విద్యార్థి మిత్ర) కిట్లతో పాటు, యూనిఫాంలు విద్యా ర్థులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ప్రజాధనంతో విద్యలో కూడా రాజకీయాన్ని చేర్చి విద్యా ర్థులకు ఇచ్చే నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు తదితర కిట్లపై రాజకీయ ప్రేరేపిత జగన్ బొమ్మలు ముద్రణ చేసి విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారని అన్నారు.ప్రతి విద్యార్థికి నాణ్యమైన, ఆకర్షణీయమైన, రాజకీయ రంగుల్లేని పాఠ్యపుస్తకాలు, బ్యాగు, బెల్ట్, యూనిఫాంలు, 2,279 రూపాయలు విలువ చేసే కిట్లను కూటమి ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలియజేశారు.విద్యార్థులే భావి తరాల భవిష్యత్తుకు పునాదులని, ఒక గొప్ప సంకల్పంతో విద్యలో విలువలు పెంపొందించేందుకు మంత్రి నారా లోకేష్ ముందుకు పోతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ ప్రజా ప్రతినిధులు టిడిపి మండల అధ్యక్షుడు నిజాముద్దీన్, ఉపాధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలతి ప్రిన్సిపాల్ సోమశేఖర్, ఎంఈఓ కరీముల్లా, టిడిపి నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యం

అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్ స్వామి



**సుండుపల్లి మేజర్ న్యూస్ :** సుండుపల్లి గ్రామాల అభివృద్ధి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్ స్వామీ పేర్కొన్నారు. మండల పరిధిలోని చిన్న గొల్లపల్లి పంచాయతీలో వికాసిత్ భారత్ సంకల్ప సభ మండల అధ్యక్షుడు ఎస్.వి రమణ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశంలో బిజెపి నరేంద్ర మోడీ ఆద్వర్యంలో ఈ 11 సంవత్సరాల లో ఎంతో అభివృద్ధి వైపు వెల్తుంది అలాగే సేవ సుపరిపాలన, మరియు పేదల సంక్షేమ వైపు చారిత్రక పురోగతిని సాధించింది. అందరితో కలసి అందరి అభివృద్ధి అందరి క్రుషి అందరి విస్వాసం అనే మాట తో మన ప్రధానమంత్రి ప్రతి పౌరుడు ని ఉత్తేజ పరుస్తు భారత దేశాన్ని ముందుకు నడుపుతున్నారు. ప్రధా నమంత్రి కిసాన్ సన్మాన్ నిధి ద్వారా 3.7 లక్షల కోట్లు పైగా రైతులు నేరుఅ ఆదాయం వారి ఖాతాలకు వేయడం జరుగుతుంది.మోడీ ఆద్వర్యంలో కేంద్రం ప్రభుత్వం సౌభాగ్య యోజన కింద ఆసక్తి గల గ్రుహాలకు విధ్యత్తును అందించింది.అలాగే ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన ద్వారా లబ్ధి. బేటి భచావో భేటి పడావో వంటి చర్యలతో లింగ విపక్షలు లేకుండా చూధడం.అగ్నీపథ్ యోజన ద్వారా యువతకు సైన్యంలో సేవ చేయడానికి కొత్త అవకాసాన్ని అందిస్తుంది.జాతీయ విధ్యా విధానం ద్వారా భారతదేసాన్ని సూపర్ పవర్ గా మార్చే కలను సాకారం చేసింది.అందరికీ అందుబాటులోకి ఆరోగ్య సంరక్షణ మరియు ఉచిత వైద్యం. లాంటివి అన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు ఇచ్చినది ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సుబ్బరాజు. ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ

– అధ్యక్షులు డా. మల్లు సుబ్బనరసారెడ్డి

**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం వారి ఆధ్వర్యంలో ఎస్‌బివిడి సభా ప్రాంగణము నందు ఎస్‌బివీడీ సభా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలాజీ రాజు, సంఘ అధ్యక్షులు సుబ్బనరసారెడ్డి చేతుల మీదుగా దళవాయి పల్లెకు చెందిన రూపనగుడి సెకా పుట్టినరోజు సందర్భంగా నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సంద ర్భంగా ప్రిన్సిపాల్ బాలాజీ రాజు మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా నిత్యవసర సరుకులు పంపిణీ అనేది ఒక మంచి కార్యక్రమం అని నేటి యువత అనవసరమైన ఖర్చులు పెడుతూ చెడు వ్యసనాలకు బానిసలు అవుతూ ఖర్చు చేస్తున్నారని ఇలా నిరుపేదలకు సేవను అందించే విధంగా యువతలో మార్పు రావాలని కోరడం జరిగింది.సంఘ అధ్యక్షుడు డా.మల్లు సుబ్బనరసారెడ్డి మాట్లాడుతూ సెకా పుట్టినరోజు సందర్భంగా ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వ హిం చడం చాలా ఆనందంగా ఉందని ప్రస్తుత పరిస్థితుల్లో చాలా మంది పేదవారు ఆకలితో అలమటిస్తున్న సందర్భాలు మనం చాలా చూస్తు న్నా మని ప్రతి ఒక్కరు కూడా తమ తమ పుట్టినరోజు, పెళ్లిరోజు



కార్యక్రమాలలో అనవసర ఖర్చులు చేయకుండా పేదవారిని గుర్తించి వారికి సరుకులు అందించడం ద్వారా వారు పది రోజుల పాటు కడుపు నింపుకునేందుకు అవకాశం కలుగుతుందని దీనిని ప్రతి ఒక్కరూ గమనించి మీ పరిసర ప్రాంతాలలో పేదవారి ముఖంలో ఆనందాన్ని చూడాలని మనస్పూర్తిగా కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం నందు ఉపాధ్యక్షుడు వాహీద్, కోశాధికారి నరసింహులు, సంఘ మాజీ ఉపాధ్యక్షుడు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సామాగ్రి పంపిణీ




**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** ఆదర్శ ప్రాథ మికపాఠశాలబ్రాహ్మణపల్లి,రాజంపేట నందు విద్యార్థులందరికీకూడా విద్యా సామాగ్రిని ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి ఆధ్వర్యం లో జరిగింది. ఆయన మాట్లాడుతూ మా పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు సి విరమణమూర్తి,వెంకటరమణ,సుబ్బ నరస మ్మ గార్ల సహకారంతో ఈ యొక్క విద్యా సామాగ్రిపంపిణీ అనేది చేయడం జరిగిందని చెప్పడం జరిగింది. అదేవిధంగా ఉపాధ్యా యులు సి వి రమణ మూర్తి, వెంకట రమణ, సుబ్బనరసమ్మ లు మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ ఈవిధంగా పలకలు,నోటుపుస్తకాలు, పెన్సిల్లు ,పెన్నులు తదితర సామాగ్రి ఇవ్వడం చాలా సంతోష దాయకమనిచెప్పడం జరిగింది .అదేవిధంగా ఈసంవత్సరముఆదర్శ ప్రాథ మికపాఠశాల గాఅయినటువంటిబ్రాహ్మణపల్లినిగ్రామ స్తు లు,గ్రామపెద్దలు, తల్లిదండ్రు లుసహ కారం ఉంటే కచ్చితంగా పాఠశాలను ఒక ఉన్నత స్థాయిప్రమాణాలుకలిగినటువంటి పాఠశా లగా తీర్చిదిద్దుతామని చెప్పడం జరిగింది.

# ఆంజనేయునికి అభిషేకం ఆకు పూజ



**సుండుపల్లి మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండల పరిధిలోని ముడుంపాడు పంచాయతీ పింఛా ఆదినారాయణ రెడ్డి ప్రాజెక్టు కట్టపై వెలసి ఉన్న ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి అభిషేకములు ఆకు పూజలు నిర్వహించారు. తిరుణాలఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించి అనంతరం ఆకు పూజలు నిర్వహించి నైవేద్యం తీర్ధ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం వచ్చిన భక్తులకు వేద పండితులు అర్చనలు చేసి మహా మంగళహారతి తీర్థప్రసాదాలు అందించడంతో పాటు ముడంపాడు కురవపల్లి కు చెందిన భజన బృందం చే భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# అంబేద్కర్ గురుకులంలో తాగునీటి సమస్యకు తెర

విద్యార్థుల అభ్యర్థన మేరకు నూతన బోర్ ఏర్పాటు చేసిన టీడీపీ నేత లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

**సంబేపల్లి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచన మేరకుమండలం లోనినారాయణరెడ్డి పల్లి గ్రామం, ఎర్రగుంట్ల సమీపంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థుల తాగునీటి సమస్య పరిష్కారంగా గురువారంనూతన బోర్ ప్రారంభించిన మంత్రి సోదరుడు, టీడీపీనాయకులులక్ష్మీప్రసాద్ రెడ్డి. విద్యార్థుల అభ్యర్థన మేరకు స్పందించిన మంత్రి తక్షణమే చర్య తీసుకుని కొత్త బోర్ వేయించి, విద్యార్థుల నీటి అవసరాలను తీర్చారు. ఈ సందర్భంగా లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం పట్ల ఎప్పుడూబాధ్యతతోచిత్తశుద్ధితో పనిచేస్తుందని మరోసారి నిరూపిం చిందన్నారు. విద్యా ర్థులకు సర్వేపల్లి రాధా కృష్ణన్‌విద్యామిత్ర కిట్లుపంపిణీ చేసిందన్నారు. కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అంతమందికి 13 వేల రూపాయలు తల్లికి వందనం కింద విద్యార్థులతల్లిదండ్రులఖాతాలోజమ చేశామ న్నారు.నీటి సమస్య తీర్చినందుకు విద్యార్థులు మంత్రికి, లక్ష్మీ ప్రసాద్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసి, హర్షం వ్యక్తం చేశారు.



# భారత ప్రజాస్వామ్యానికి ఊపిరిపోస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ

**– సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వేణుగోపాలస్వామి – మదనపల్లెలో ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక బెంగళూరు బస్టాండ్ ఇందిరమ్మ సర్కిల్ నందు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మల్లెల పవన్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొండుపల్లి ఆనంద్ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వేణుగోపాల స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి తమ ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్యానికి ఊపిరి,యువతకు ప్రేరణ ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం,దేశ భద్రత,మహిళా సాధికారత,యువత అభివృద్ధికి బాసటగా నిలచారని పేర్కొన్నారు.దేశ ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తూ ముందుకు సాగుతున్నారని కితాబు నిచ్చారు.దేశ రాజకీయాల్లో విలువలు,ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడుతున్న రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు నియోజకవర్గ ప్రజలందరికీ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేస్తున్నా మన్నారు.ఆయనకు కలియుగ ఆరాధ్య దైవం శ్రీవారి ఆశీస్సులు, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్ల జీవించడంతోపాటు భారతదేశానికి ప్రధాని కావాలని ఆ భగవంతున్ని ప్రార్థించా మన్నారు. ఎపికి ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ దానికి కట్టుబడి ఉందన్నారు. 2029లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతోపాటు రాహుల్ గాంధీ ప్రధాని మంత్రి కాబోతున్నారన్నారు.అన్నమయ్య జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద్ మాట్లా డుతూ రాహుల్ గాంధీ నాయకత్వంలో భారతదేశం మరింత అభివృద్ధి బాటలో ముందుకు సాగుతుందని ఆకాంక్షిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. బడుగు,బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండదండా అని పేర్కొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని ఇందుకు సర్వేల నివేదికలే అద్దం పడుతున్నాయని పేర్కొన్నారు.భారత రాజ్యాంగానికి భద్రత కావాలంటే రాహుల్ ప్రధాని కావాలన్నారు.ఈ కార్యక్రమంలో చెన్నారెడ్డి,శివరాం,నవీన్ కుమార్, ఘని,సాయి,నజీర్ ఖాన్,ప్రతాప్,వెంకీ,వెంకట శివ, కిట్టన్నతోపాటు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐకమత్యంతో విభేదాలు మరిచి కాలసికట్టుగా పనిచేద్దాం..

**పరిశీలకులకు జేసిఆర్ సూచన**



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగేలా పరశీలకులు చూడాలని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి పరిశీలకులకు సూచించారు. గురువారం ములకలచెరువు పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆయన ఆరు మండలాల పార్టీ పరిశీలకులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మండలాల్లో క్షేత్రస్థాయిలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో ముఖాముఖి మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించామనిఇందులోభాగంగా పార్టీ పటిష్టతకు కార్యకర్తలు ఐకమత్యంతో విభేదాలుమరిచికాలసికట్టుగాపనిచేయాలనిసూచించినట్లు వివరించారు.తంబళ్లపల్లె నియోజకవర్గం లోని 6 మండలాలలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మీ నాయకత్వంపై గట్టి నమ్మకంతో పాటు భవిష్యత్తులో తంబళ్లపల్లెను అభివృద్ధి చేసే బాధ్యత కార్యకర్తలు మీ నాయకత్వంపై ఉంచినట్లు ఆయనకు తెలిపారు. అనంతరం కెసిఆర్ మాట్లాడుతూ కార్యకర్తలఅభిప్రాయాలనుసేకరణతో పాటు గ్రామ కమిటీ ఎన్నికలలో ప్రతి ఒక్కరిని సమన్వయపరిచి భవిష్యత్తులో మరిన్ని పదవులు ప్రతి ఒక్కరికి దక్కుతాయని వారికి హామీ ఇవ్వాలని సూచించారు. నియోజకవర్గంలోపార్టీకోసంకష్టపడిన ప్రతి తెలుగు దేశం కుటుంబ సభ్యుడు నిరాశ చెందాల్సిన పనిలేదని ప్రతి ఒక్కరికి న్యాయం చేసే బాధ్యత తీసుకుంటానన్నారు. మండలాలలో కార్యకర్తల అభిప్రాయ సేకరణ త్వరగాపూర్తిచేయాలనిఈ నెల 23న మండల కమిటీ ఏర్పాటు అందరి ఆమోదయోగ్యమైన నాయకులకు కమిటీలో చోటు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమీక్షలో తంబళ్లపల్లె పెతేరు ప్రాజెక్ట్ చైర్మన్ కొటాల శివకుమార్, టిడిపి రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడు తులసిధర్‌నాయుడు,ఆరు మండలాల పరిశీలకులు, పార్టీ క్రియాశీలక నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి గాదెల జాతరలో ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్ :** ఓబులవారిపల్లి మండలం తల్లెం వారిపల్లి, గాదెల గ్రామ ప్రజలు ఆహ్వానం మేరకు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడిన శ్రీ గంగమ్మ తల్లి జాతర కార్యక్రమంలో ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు నియోజకవర్గ శాసన సభ్యులు అరవ శ్రీధర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు గ్రామస్తులతో కలిసి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవత ఆశీస్సులు పొందారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతరలో ఏవైనా లోటు పాట్లు కలగకుండా చూడాలని ఆలయ పెద్దలకుపోలీసువారికి నాయకులకు ఆయన సూచించారు. స్థానిక ప్రజలే కాకుండా నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి తండోపతండాలుగా వచ్చి గంగమ్మ తల్లిని దర్శించుకున్నట్లు ఆయన తెలిపారు. మనకు ఎన్ని సమస్యలు ఉన్న గంగమ్మ తల్లిని దర్శించుకోవాలని ఆయన తెలియజేసినట్లు అక్కడస్థానికులుతెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ ప్రజలు, కుటమి నాయకులుతదితరులు భారీగా పాల్గొన్నారు.



# సయ్యద్ మెహతాజ్ బేగంకు సముచిత స్థానం దక్కేనా?

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం కు నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం దక్కేనా అని పలువురు టిడిపి సీనియర్లు నియోజకవర్గవ్యాప్తంగా చర్చించుకుంటున్నారు. మైనారిటీ వర్గానికి చెందిన ఆమె పార్టీ కష్ట కాలంలో కూడా పార్టీని వీడకుండా పార్టీ గళమై అటు సోషల్ మీడియాలో ఇటు ప్రజాక్షేత్రంలో గర్జిం చింది. సుదీర్ఘ కాలంలో పార్టీని అంటూ పెట్టుకుని పార్టీ కోసం పార్టీ విజయం కోసం అహర్నిశలు శ్రమించింది, మరీ ము ఖ్యంగా తెలుగుదేశం పార్టీని ముస్లిం సమాజంలో తీసుకెళ్లడంలో క్రియశీలకపాత్ర పోషించింది. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు అధికార పార్టీ నాయకులు కేసులు పెట్టిన, భయ భ్రాంతులకు గురిచేసిన, దేనికి జంకకుండా ముందుకు సాగిన డేర్ అండ్ డాషింగ్ డైనమిక్ మైనారిటీ మహిళ నాయకురాలు, పార్టీ నిర్వహించిన అన్ని కార్యక్రమాలలో, మీటింగ్లలో పాలుపంచుకుంటూ తనదైన శైలిలో నియోజకవర్గ రాజకీయంలో క్రియాశీలక పాత్ర పోషించింది. గడచిన కాలంలో ఒకే ఒక్క వీడియోతో వైసీపీ పార్టీ పూసలను రాష్ట్రవ్యాప్తంగా కదిపింది. తనదైన శైలిలో వైసీపీ చేసినా అరాచకాలను సోషల్ మీడియా సాక్షిగా కుండలు బద్దలు కొట్టింది. ముస్లింల గళమై వైసిపి పార్టీ మీద విరుచుకుపడింది. గడచిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ రైల్వేకోడూరు నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి అధ్యక్షతన రైల్వేకోడూరు మండలంలోని ప్రతి బూతు ప్రతి వార్డు తిరిగి అరవ శ్రీధర్ ని గెలిపించాలని తనదైన శైలిలో ప్రచారం చేశారు. నామినేటెడ్ పదవులకు రైల్వే కోడూరు నియోజకవర్గం నుంచి అర్హత సాధించే ఏకైక ముస్లిం మైనారిటీ మహిళ నాయకురాలుఅనిటిడిపిసీనియర్‌నాయకులు అంటు న్నారు. అదేవిధంగా రైల్వేకోడూరులో 1983 నుంచి 2004 వరకు టిడిపి హవా కొనసాగింది ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ బీసీ సామాజిక వర్గం బలిజ సామాజిక వర్గం కమ్మ సామాజిక వర్గం రెడ్డి సామాజిక వర్గాల నుంచి లీడర్లను తయారు చేసింది కానీ మైనారిటీ నాయకులనుతయారుచేయడంలోవిఫలమ య్యింది అందువలన నియోజకవర్గ మైనారిటీలు రైల్వే కోడూరు టిడిపిపైన అసంతృప్తితో ఆనాడు కాంగ్రెస్లో కొనసాగారు. తర్వాత వైసిపి పార్టీ వైపు మొగ్గుచూపారు. అలాంటి తరుణంలో నియోజకవర్గంలో టిడిపి పార్టీకి ముస్లింలు ఎల్లప్పుడూ దూరంగానే ఉన్నారు. అయినా కూడాతెలుగు దేశం పార్టీ సిద్ధాంతాలను నారా చంద్రబాబు నాయుడు ఆశయాలను ముస్లిం సమాజంలో తీసుకువెళ్లిన నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం అని నియోజక వర్గంలో నాయకులు కొనియాడుతున్నారు.అలాంటిదితనకు నామినేటెడ్ పదవుల్లో తగిన బాధ్యతలు అప్పజెప్పి యువ రక్తాన్ని ప్రోత్సహించాలని నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు టిడిపి నాయకులు,మైనారిటీసంఘాలునియోజకవర్గప్రజలు చెబుతున్నారు. ఆమెను ముందుకు ప్రోత్సహించడంలో తన భర్త సయ్యద్‌జిక్రీయకీలక పాత్ర పోషించారని ఆమెకు అండగా నిలిచారని కొందరు నేతలు అభిప్రాయం వ్యక్తం చేశారు.



## ఇసుకనూతపల్లె గంగమ్మ జాతరకు హాజరైన ఎమ్మెల్యే జహా

- ఘన స్వాగతం పలికిన టిడిపి నాయకుడు జయరాం యాదవ్



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఇసుకనూతపల్లి నందు గురువారం గంగ జాతర అత్యంత వైభవంగా జరిగింది.ఈ జాతరకు ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్థానిక తెలుగు దేశం నాయకులు జయరాం యాదవ్, ఆయన కుమారుడు వెంకటరమణ యాదవ్ ఆహ్వానం మేరకు వారి నివాసానికి వెళ్లారు. ఇందులో భాగంగా జయరాం యాదవ్ కుటుంబ సభ్యులను స్థానిక ప్రజలను ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించారు.ఏడాది కూటమి పాలన అద్భుతంగా జరిగిందన్నారు.సూపర్ సిక్స్ పథకాలను చెప్పిన ప్రకారం అమలు చేసి ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు.తల్లికి వందనం పథకం నగదు ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో జమ కావడంతో రాష్ట్రమంతా పండుగ వాతావరణం నెలకొందని,ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుపై ప్రశంసలు వర్షం కురిపిస్తున్నారని కొనియాడారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.అనంతరం జయరాం యాదవ్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన విందులో టిడిపి నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు.

## సికిల్ సెల్ అనేమీయాపై అవగాహన,ర్యాలీ



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలంలోని రాయవరం ప్రభుత్వ ఆసుపత్రిపరిధిలోని చిన్న బీడీకి నందు సికిల్ సెల్ అనేమీయా పై అవగాహన మరియు ర్యాలీ మరియు పరీక్షలు డాక్టర్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధి మనలోఉండే ఎర్ర రక్తకణాలు దెబ్బ తీస్తాయి అనిమనరక్తంలోతయారు అయ్యే హిమో గ్లోబిన్ ఉత్పత్తి తగ్గిస్తుంది అని రక్తం లోని హిమోగ్లోబిన్ శరీరం లోని అన్ని భాగాలకు ఆక్సిజన్ అందిస్తుంది. కానీ సిక్కిల్ సెల్ శరీర భాగాలకు అందకుండా చేస్తుంది. అందువలన శరీర భాగాలు నశిస్తాయి సికిల్ సెల్. వ్యాధి లక్షణాలు 1.రక్త కణాలు తగ్గడం 2.కళ్ళు పసుపురంగు మారడం 3.తీవ్ర మైన నొప్పులు 4.శ్వాస తీసుకోవడం లో ఇబ్బంది. 5.అలసట 6 గర్భ దారణ లో సమస్యలు. ఈ జబ్బు గిరిజ న ప్రాంతాలలో వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా 40 సంవత్సరం లోపువయసు వారికీ వచ్చే అవకాశం ఉంది. కావున అందరు పరీక్ష చేయుంచు కోవాలని చెప్పారు. ఈ ప్రోగ్రాం నందు ఎం పి హెచ్ ఈ ఓ వీరనారాయణ. ఎంపిహెచ్ఎ జైపాల్. సిహెచ్ఓరమాదేవి. శాల్మోహన్. లక్ష్మీ ప్రసన్న. ప్రేమలత.ఏఎన్ఎమ్లో. ఆశాలు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో అంతర్జాతీయ యోగంద్ర దినోత్సవం

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** టి. సుండు పల్లి మండలం, వడ్లపల్లిలో ఉండే అంగన్వాడీ కేంద్రం నందు యోగ కార్యక్రమం జరిపారు. వృద్దులు,మధ్యవయస్సులు, పిల్లలు యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ యోగ చెయ్యడం వలన మనిషికి ప్రశాంతత, మనసుకు ఉల్లాసం, ఆరోగ్యం వుంటారు. యోగాను క్రమబద్ధికరణలో ప్రతి రోజూ సాధన చేస్తే శరీరం ఆత్మ మన ఆధీనంలో ఉంటాయి. శరీరక,మానసిక ఆరోగ్యం పెరుగుతాయి, ప్రాణాంతక జబ్బులు దరిచేరవు.జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగదినోత్సవం ముందస్తుగా వడ్లపల్లి అంగన్వాడీ సెంటర్‌లో నిర్వహించారు. అందరూయోగాను అనుసరిద్దాం ఆరోగ్యంగా ఉందామని జనం న్యూస్ రిపోర్టర్ ప్రవీణ్ కుమార్ అందరికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ పి.కొండమ్మ, రెడ్డమ్మ,ఆయాసువర్ణ,ఏ.ఎన్. ఎం. మల్లేశ్వరి, ఆశా వర్కర్లు సుభాషిణి, అనిత,వృద్దులు, మధ్యవయస్సులు, పిల్లలు, తదితరులు యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## డీడీఆర్ఎస్ ఆదేశాలతో వెలుగు సంస్థలో వరల్డ్ సికెల్ సెల్ డే



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థలో మినిస్ట్రీ అఫ్ సోషల్ జస్టిస్ (డీడీఆర్ఎస్) మరియు నేషనల్ ట్రస్ట్ వారి ఆదేశాల మేరకు గురువారం వరల్డ్ సికెల్ సెల్ డే కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈసీ మెంబెర్ ఎం.సుజాత,వెలుగు ప్రిన్సిపాల్ పి.లీనా కుమారి విచ్చేశారు.ఈ సందర్భంగా వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి మాట్లాడుతూ వరల్డ్ సికెల్ సెల్ డేను జూన్ 19వ తేదీన జరుపుకుంటున్నామని,సికెల్ సెల్ వ్యాధి అనేది సాధారణంగా వారసత్వంగా వచ్చే రక్తరుగ్మతల సమూహం మరియు అత్యంత సాధారణ రకాన్ని సికిల్ సెల్ అనీమియా అంటారని,ఇది ఎర్ర రక్తకణాలలో కనిపించే లోపం వలన కొడవలి లాంటి ఆకృతికి దారి తీస్తుందన్నారు.సికిల్ సెల్ వ్యాధిలో సమస్యలు సాధారణంగా 5 నుండి 6 నెలల వయస్సులో ప్రారంభమవుతాయని,అనేక ఆరోగ్య సమస్యలు అభివృద్ధి చెందుతాయని,రక్తహీనత,చేతులు మరియు కాళ్లలో వాపు,బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు మరియు పెద్దయ్యాక దీర్ఘకాల నొప్పి వస్తాయని,సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తుల సంరక్షణలో టీకా మరియు యాంటీబయాటిక్స్,అధిక ద్రవం తీసుకోవడం,ఫోలిక్ యాసిడ్ సప్లిమెంటేషన్ వలన నివారణ ఉండవచ్చని తెలిపారు.ఈ సికెల్ సెల్ వ్యాధిని ముందుగా మనం కనుగొనడానికి అవసరమైన రక్త పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.ఇలాంటి రుగ్మతల నుండి మనల్ని మనం కాపాడుకోవటానికి ఎప్పటికప్పుడు రక్తపరీక్షలు మరియు సరైన ఆహారం తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి,ఈసీ మెంబర్ ఎం.సుజాత,ప్రిన్సిపాల్ లీనా కుమారి,వార్డెన్ స్వీటీ,సోషల్ వర్కర్ గీత,వెలుగు సిబ్బంది,చిన్నారులు మరియు వృద్దులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతాం

- కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహబూబ్ పీర్ స్పష్టం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగిందని పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహబూబ్ పీర్ తెలిపారు.మదనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆదేశాల మేరకు ఏఐసీసీ నాయకులు భావిభారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడంతోపాటు ప్రియతమ నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు.అలాగే కేక్ కట్ చేసి కార్యకర్తలు పంచిపెట్టడంతోపాటు నియోజకవర్గ ప్రజలందరి తరపున జన్మదిన శుభాకాంక్షలుచెప్పారు.ఈసందర్భంగా పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహబూబ్ పీర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.అందుకోసం పార్టీ ఆదేశాలకు కట్టుబడి సేవలందిస్తున్నట్లు స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతోపాటు రానున్న ఎన్నికలకు సిద్ధం చేయడానికి ఎల్లవేళలా ముందు ఉంటామని ప్రకటించారు.దేశంలోని బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ అగ్రకుల పేదల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.ప్రస్తుత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారం కోసం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందాయని విమర్శలు గుప్పించారు.ఆనంతరం మాజీ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ మీనా కుమారి మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత ప్రజల ఆకాంక్షల మేరకు రాణిస్తూ మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఆయనకు భగవంతుని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతోపాటు ఆత్మవిశ్వాసాన్ని సంకల్ప బలాన్ని సాధించే ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీనాకుమారి,నిమ్మనపల్లెమండల అధ్యక్షులు ముబారక్,మైనార్టీ పట్టణ అధ్యక్షులుమహబూబ్ పీర్,సీటీఎం శరత్,పట్టణ మహిళా అధ్యక్షురాలు ఈశ్వరమ్మ,మహమ్మద్అలీ,సీటీఎంరవి,రమణకార్యకర్తలు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా దాదాపీర్ కుమార్తె మెహరోజ్ వివాహ వేడుక

- హాజరైన కర్ణాటక అసెంబ్లీ మాజీ స్పీకర్ రమేష్ కుమార్ - విచ్చేసిన నిస్సార్ అహ్మద్,డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** సమాజ సేవలో ముందు వరుసలో ఉండే కేజే కూరగాయల మండి యజమాని దాదాపీర్ కుమార్తె షేక్ మెహరోజ్ వివాహ వేడుక మదనపల్లి పట్టణం,ఆర్ఆర్ గార్డెన్స్ నందు గురువారం ఘనంగా జరిగింది.దాదాపీర్ ఆత్మీయ ఆహ్వానం మేరకు మదనపల్లె నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కర్ణాటక అసెంబ్లీ మాజీ స్పీకర్ రమేష్ కుమార్,నిస్సార్ అహమ్మదుకు దాదాపీర్ సాదర స్వాగతం పలికారు.వివాహ వేడుక సందర్భంగా నూతన వధూవరులను షేక్ మెహరోజ్,షేక్ మహమ్మద్ అబ్దుల్లా సలాంలను నిస్సార్ అహమ్మద్ ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేశారు.కేజే కూరగాయల మండి యజమానులైన దాదాపీర్,ఖాజాపీర్ సోదరులు మదనపల్లె ప్రజలకు సుపరిచితులు కావడంతో వారి సన్నిహితులు,శ్రేయోభిలాషులు,రైతులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ దాదాపీర్,ఖాజాపీర్ చేసే సేవలు అమోఘమని ప్రశంసించారు.ఈ వివాహ వేడుకలు కర్ణాటక అసెంబ్లీ మాజీ స్పీకర్ రమేష్ కుమార్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పారెడ్డి,మున్సిపల్ చైర్మన్ మనూజ రెడ్డి,వేణుగోపాల్,దాబా రమేష్,ఈశ్వర్ నాయక్,శంకర్ నాయక్,లియాకత్ అలీ,మహేష్ కొత్తపల్లె,మహేష్ గ్రానైట్,శ్రీకాంత్, చెన్నా,సాదిక్,యాసిన్,జబీబుల్లా తదితరులు పాల్గొన్నారు.



# ఆనంద నిలయంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- వృద్ధులకు దుస్తులు పంపిణీ చేసిన రెడ్డి నిగార్ సుల్తానా





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఏఐసీసీ ముఖ్యనాయకులు, భావిభారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు అన్నమయ్య జిల్లా డీసీసీ మహిళా అధ్యక్షురాలు రెడ్డి నిగార్ సుల్తానా ఆధ్వర్యంలో గురువారం బైపాస్ రోడ్డులోని ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న ఆనంద నిలయంలో వృద్ధుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి పండుటాకులతో సంబరాలు చేసుకున్నారు.అదేవిధంగా వృద్ధులకు దుస్తులు, వాటర్ బాటిల్స్ అందజేశారు.ఈ సందర్భంగా నిగార్ సుల్తానా మాట్లాడుతూ రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం సంతరించుకుంటోందన్నారు.కేంద్రంలోని భాజాపా ప్రభుత్వ విధానాలను దేశప్రజలకు తెలియజేసేందుకు కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ఆయన చేపట్టిన భారత్ జోడోయాత్ర యువతలో స్ఫూర్తినినింపిందన్నారు.ఈయాత్రకుదేశవ్యాప్తంగా ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు.అయితే 2024లో తృటిలో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని కోల్పోవడం బాధాకరమన్నారు.తన తండ్రి స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ సోనియాగాంధీల నుండి రాజకీయ వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న రాహుల్ గాంధీ దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్నారన్నారు.దేశప్రజలు కాంగ్రెస్ పార్టీ పాలనను కోరుకుంటున్నారన్నారు.2029లో ఇటు ఏపీలో,అటు దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం,రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగం రామకృష్ణారెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నా పొలాన్ని నాకు ఇప్పించి నాకు న్యాయం చేయండి

**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :**
వైఎస్ఆర్ జిల్లా ఒంటిమిట్ట మండలంలోని చెర్లోపల్లి గ్రామానికి చెందిన మామిడి ఓబుల్ రెడ్డి తండ్రి రామకృష్ణారెడ్డి సర్వే నెంబర్ 1604/2 లో ఒక ఎకరా 27 సెంట్లు భూమి ఉందని, బ్రతుకుతెరువు కోసం కువైట్ కు వెళ్లగా నేను గ్రామంలో లేని సమయంలో మా గ్రామానికి చెందిన ఆరవ సుబ్బరామయ్య నా భూమిని ఆక్రమించాడని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.తాను కువైట్ నుంచి వచ్చిన తర్వాత నా భూమిని ఎందుకు ఆక్రమించావు అని అడగగా నీది కాదు అంటూ దౌర్జన్యం చేశాడనీ, అతనికి భూమికి సంబంధించిన ఎటువంటి రికార్డులు లేవనీ ,నా పేరు మీద పాస్బుక్



కూడా ఉందని, కడప జాయింట్ కలెక్టర్‌కి ,ఒంటిమిట్ట తహసిల్దార్‌కి ,ఒంట ిమిట్ట పోలీస్ స్టేషన్‌కి ఫిర్యాదు చేసామని, అయినను అతను నా పొలంలో బోరు కూడా వేసి మోటార్ బిగించాడనీ ,ఏమి ఈ దౌర్జన్యం అని అనగా నీ అంత చూస్తానని బెదిరిస్తున్నాడనీ దయవుంచి అతని వల్ల నాకు ప్రాణహాని ఉందని ,దీనిపై విచారణ జరిపి పోలీసు వారు అతనిపై కేసు నమోదు చేసి నాకున్యాయంచేయాలని,అలాగే తాహసిల్దారు మా భూమిని నాకు ఇప్పించగలరని వేడుకుంటున్నారు ఇదే విషయంగాపాత్రికేయులు వివరణ కోరగా ఒంటిమిట్ట ఎమ్మార్వో మామిడి ఓబుల్ రెడ్డిని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసుకోవచ్చు అని తెలిపారు.

# రాయలసీమ విద్యార్థి యువజన సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం




**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : రైల్వే కోడూరు నందు రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ అన్నమయ్య జిల్లా కన్వీనర్ కామ్రేడ్ దాసరి జయ చంద్ర అధ్యక్షతన ఇవాళ రైల్వేకోడూరు నియోజకవర్గ0 రాయలసీమ విద్యార్థి యువజన సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రాయలసీమ విద్యార్థి యువజన సంఘం అధ్యక్షులుగా శృతికప్రధానకార్యదర్శిగామున,కోశాధికారిగాగణేష్ ఉపాధ్యక్షురాలుగా మేఘన,లోహిత,మేరీ,నందిని,శశిసహాయ కార్యదర్శిగా రాజేష్ ,యశ్వంత్, మహిమ రాజు, ఆనంద కుమార్ ఇలా 12 మందితో కూడిన నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ విద్య హక్కు చట్టాన్ని ఒకటవ తరగతి నుండి డిగ్రీ వరకు అమలుపరచాలనీ ఆర్ స్ వై ఎఫ్ తరుపున డిమాండ్ చేశారు.రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ జిల్లా కన్వీనర్ కామ్రేడ్ దాసరి జయచంద్ర మాట్లాడుతూప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అడ్మిషన్ పేరుతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు వెంటనే తొలగించాలనీ, ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు సరైన మౌలిక సదుపాయాలు ఉంటాయనిఆలోచించి పిల్లలను ప్రైవేటు పాఠశాలలలో చేర్పితేఅక్కడ కనీసంమౌలిక వసతులు తరగతి గదులు ఉండవు, బాత్రూం ఉండవు, పిల్లలకు క్రీడామైదానం ఉండదు,సరైన విద్యా అర్హత లేని ఉపాధ్యాయులు, వంటి సమస్యలతో కొన్ని ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో పరిస్థితి. అన్నమయ్య జిల్లాలో జిల్లాలో కొన్ని ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలు పెద్దపెద్దఫ్లెక్సీలుహోటింగ్లతో అడ్మిషన్లు ప్రారంభ మైనయని వేసినారువారిపైఅధికారులు చర్యలు తీసుకోవాలి, కాలం చెల్లిన స్కూల్ బస్సులను వెంటనే సీజ్ చేయాలని రాయలసీమ విద్యార్థి యువజన సంఘండిమాండ్‌చేస్తున్నాము.కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి జాతరలో పంతగాని



**ఓబులవారిపల్లి, మేజర్‌న్యూస్ :** ఓబులవారిపల్లి మండలం గాదెలకుచెందిన మాజీ జెడ్పిటిసి నాయుడోరిరమణ ఆహ్వానం మేరకు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడిన శ్రీ గంగమ్మ తల్లి జాతర కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర సంస్కృతిక విభాగ అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ గ్రామస్తులతో కలిసి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవత ఆశీస్సులు పొందారు.మాజీ టిడిపి నియోజక ఇంచార్జి కస్తూరి విశ్వనాధ నాయుడు , ప్రముఖ పరిశ్రమిక వేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు, సీనియర్ నాయకులు కట్టా గుండయ్య నాయుడు , లారి సుబ్బారాయుడు , బాలు రామాంజనేయులు , సూర్యప్రకాష్ నాయుడు , కట్టా లోకేష్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# రైతులు జాయింట్ పట్టాలను విభజన చేసుకోండి

తహసిల్దార్ శ్రీనివాసులు




**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** భూముల రీ సర్వేలోరైతులు జాయింట్ పట్టాలపై ఏర్పడిన సమస్యలపరిష్కారానికిఈనెల30వ తేదీలోగా భూముల రీ సర్వే పూర్తయిన గ్రామాలలోని రైతులు వెబ్ ల్యాండ్ 2.0 జాయింట్ పట్టాలను విభజన కు దరఖాస్తు చేసుకోవాలని తంబళ్లపల్లి తాసిల్దార్ శ్రీనివాసులు ఓ ప్రకటనలో కోరారు. ఈ భూముల విభజన దరఖాస్తు రుసుము రూ 500 ప్రభుత్వం మినహాయించిందని నేడు కేవలం రూ 50 దరఖాస్తు రుసుముతో తమ భూములను విభజన చేసుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ భూముల విభజన కార్యక్రమం ద్వారా రైతులకు అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం రాయితీలు పొందే అవకాశం ఉందనిరైతులు గమనించాలని సూచించారు.

# కాపర్ వైరుని దొంగలించుకొని వెళ్లిన దుండగులు

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్** :
మండలంలోని బీరంగి గ్రామ సమీపంలో ఈనెల 15వ రాత్రి రైతు ఆదినారాయణ వ్యవసాయ పొలంలో గల ట్రాన్స్ఫార్మర్ను గుర్తు తెలియని దుండగలు ట్రాన్స్ఫార్మర్ను పగలగొట్టి అందులో ఉండిన 15 కేజీల కాపరి వైరును దొంగలించుకుని వెళ్లారు.15 కేజీల వైన్డింగ్ వైర్ విలువ సుమారు 75 వేల రూపాయలు ఉంటుందన్నారు.ఈ సంఘటన గురించిఏపీఎస్పీ డీసీఎల్,అసిస్టెంట్ఇంజనీర్ గిరిబాబుఫిర్యాదుమేరకుకేసునమోదు చేసి పోలీసులుదర్యాప్తుచేస్తున్నారు.ఇటీవల ట్రా న్స్ఫార్మర్‌దొంగతనాలుఎక్కువజరుగుతున్నా యని వీటినిఅరికట్టాలనిరైతులువిజ్ఞప్తి చేశారు.

# కంటి వైద్య శిబిరము

**కలకడ,మేజర్ న్యూస్ :** మానవతా కలకడ శాఖ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర వైద్య కంటి హస్పటల్ తిరుపతి వారిచే ఉచిత కంటి వైద్య శిబిరము. 22 6 2025వ తేదీ ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాటవారేపల్లి కలకడ లో ఉదయం 8 గంటల నుంచి 1:00 వరకు ఉంటుందని మానవతా స్వచ్ఛంద సంస్థ కలకడ శాఖ వారు తెలియజేశారు. దగ్గర చూపు దూరం చూపు సమస్యలను ఉచితంగా పరీక్షలు చేయబడతాయని. పరీక్షకు వచ్చువారు ఆధార్ కార్డు తీసుకురావాలి కోరారు. వివరాల కొరకు మానవతా శాఖ కలకడ 9989851500, 9052236296

# ప్రభుత్వ ఉద్యోగులు హద్దులు మీరితే చర్యలు తప్పవు

– జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి హెచ్చరిక – డిజిటల్ అసిస్టెంట్ దాడిలో గాయపడ్డ బాధితులను పరామర్శ



**బి.కొత్తకోట,మేజర్న్యూస్ :** ఈనెల18 బుధవారం రోజున డిజిటల్ అసిస్టెంట్ దాడిలో గాయపడ్డ బి.కొత్తకోట మండలం, గండువారి పల్లెకు చెందిన బాధితుల ఇంటికి వెళ్లి ప్రభుత్వం తరఫున గురువారం క్షమాపణలు తెలిపి బాధితులకు అండగా ఉంటామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు.ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తించిన గుమ్మసముద్రం డిజిటల్ అసిస్టెంట్ బాబా ఫక్రుద్దీను పై బి.కొత్తకోట పోలీస్ స్టేషనులో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ మరియు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసామని,అలాగే శాఖపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని బాధితులకు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి హామీ ఇచ్చారు.డిజిటల్ అసిస్టెంట్ విధులనుండి తొలగించి ఎంక్వయిరీ ఆఫీసరుగా మదనపల్లి సబ్ కలెక్టర్ వేయడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వం తరఫునుండి తల్లికి వందనం నిధులను వచ్చే విధంగా ఏర్పాటు చేస్తామని బాధితుల వైద్య ఖర్చులను పూర్తిగా తన సొంత నిధులను చెల్లిస్తానని ప్రభుత్వం తరఫున పూర్తిగా అండగా ఉంటామన్నారు. బాధితుల కుటుంబానికి ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో వస్తున్నాయో లేదో అని బాధితులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.మండలంలోని సచివాలయ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్లను పిలిచి కౌన్సెలింగ్ ఇవ్వాలని ప్రజల పట్ల బాధ్యతహితంగా ఉండాలని ఎంపీడీవోకు జిల్లా కలెక్టర్ తెలిపారు.అలాగే ఈ నెల 25న బుధవారం గుమ్మసముద్రంలోని సచివాలయం పరిధిలోని ప్రజలతో గ్రామసభ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు తెలిపారు.గ్రామ సభలో గుమ్మసముద్రం సచివాలయంలోని సిబ్బందితో ఇబ్బంది పడ్డ ప్రజలు వారు చేసిన అన్యాయాలను బహిరంగంగా గ్రామసభలో తెలియపరచాల్సిందిగా ప్రజలకు తెలిపారు.కలెక్టర్ వెంట జిల్లా ఆదనపు కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్,బి.కొత్తకోట ఎంపీడీవో కృష్ణవేణి తహసిల్దార్ భావాజాన్ మండల అధికారులు పాల్గొన్నారు.

# ప్రేమ విఫలంతో యువకుడు ఆత్మహత్యాయత్నం



**రాజంపేట క్రైమ్, మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట భవాని నగర్ లో గురువారం యువకుడు ప్రేమ విఫలం కావడంతోబ్లేడ్‌తోకోసుకొని ఆత్మహత్య యత్నం చేసుకున్నాడు. వదిన ఇంటికి వచ్చిన కమలా పురంకు చెందిన మామిళ్ల చెప్పాలయ్య (30) అనే యువకుడు,ప్రేమ విఫలం కావడంతో బ్లేడ్ తో గొంతు పై ముఖం కోసుకొని ఆత్మ హత్యాయత్నం చేసుకొవడంతో, రక్త గాయాలతో ఉన్న చెప్పాలయ్య ను చికిత్స నిమిత్తం 108లో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రపంచానికి యోగాను పరిచయం చేసిన ఘనత భారతీయులదే

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగ అని,అన్నమయ్య జిల్లాలోని ప్రతి వ్యక్తికి యోగా నిత్యజీవితంలో ఒక భాగం కావాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. యోగాంధ్ర -2025 జిల్లాస్థాయి కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం ప్రముఖ పర్యాటక కేంద్రం ఆంధ్ర ఊటీ అని పిలవబడే హార్సిలీహిల్స్ లోని గవర్నర్ బంగ్లా సమీపంలోని పార్కులో పర్యాటకశాఖ,జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్,మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘస్వరూప్,జిల్లా అధికారులు తదితరులతో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జ్యోతి ప్రజ్వలన చేసి యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా మరియు రాష్ట్రంలోనే ఎత్తైన ప్రాంతమైన హార్సిలీహిల్స్ లో దాదాపు 1000 మందితో మనం ఈరోజు యోగ నిర్వహించడం జరిగిందని,మన జిల్లాలో ఉన్నటువంటి అత్యంత సందర్శనీయ ప్రాంతమైన హార్సి లీహిల్స్ యోగా కార్యక్రమం నిర్వహించడం ఆనందించదగ్గ విషయమన్నారు. మన అన్నమయ్య జిల్లాలో మొట్టమొదటి కార్యక్రమం మదనపల్లిలో మొదలుపెట్టి చిట్టచివరి ఈవెంట్ టూరిస్ట్ ప్రాంతం ఆయన హార్సిలీహిల్స్ నందు జరుపుకుం టున్నామని,21వ తారీకు రాయచోటిలో 5000 మందితో నిర్వహిస్తూనే మన జిల్లా వ్యాప్తంగా అన్ని హ్యాబిటేషన్స్, అన్ని గ్రామాల్లో ఈనెల 21వ తారీకు ప్రత్యక్షంగా యోగ నిర్వహించబోతున్నామని ఆరోజు వైజాగులో ప్రధాన మంత్రి మోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రత్యక్షంగా అక్కడ ఐదులక్షల మంది రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మందితో మనం యోగ నిర్వహించి,మన దేశం ప్రపంచానికి అందించినటువంటి అత్యంత ప్రాచీనమైన ఈ యోగా యొక్క ప్రాముఖ్యతని తెలియజేస్తూ ప్రపంచ రికార్డును స్థాపించబోతున్నామన్నారు.ప్రజల నిత్యజీవితంలో యోగాను భాగస్వామ్యం చేసుకోవాలని దాని ద్వారా శారీరక మానసిక మరియు ఆధ్యాత్మిక పరిణితి సాధించవచ్చన్నారు.ఇందులో భాగంగా మొదట ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై విద్యార్థి కాన్సెప్ట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ బి.కొత్తకోట,లావణ్య డాన్స్ అకాడమీమదనపల్లి, తదితరులతోనిర్వహించినసాంస్కృతికకార్యక్రమాలుఅందరినీ అలరించాయి. అనంతరం యోగా శిక్షకుల ఆధ్వర్యంలో దాదాపు 45 నిమిషాలు పాల్గొన్న వారందరూ యోగాసనాలు వేయడం జరిగింది.

# ప్రతి రైతుకు వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేస్తాం...

మండల వ్యవసాయ శాఖ అధికారి స్రవంతి..

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు వ్యవసాయ శాఖ కార్యాలయంలో గురువారం మండల వ్యవసాయ శాఖ అధికారి స్రవంతి వీఏఏలు, వీహెచ్ఏలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం సబ్సిడీతో అందించే వేరుశనగ విత్తన కాయలు సుమారుగా1634 క్వింటాలు వస్తాయని వాటిని ప్రతి గ్రామంలో రైతు పట్టాదారు పాసుపుస్తకానికి అందజేస్తామని,రైతు ఒక్కొక్క మూటకు 1678 రూపాయలు చెల్లించి తీసుకువెళ్లాలని తెలిపారు.ఈ సమావేశంలో సిబ్బంది ఆంజనేయులు, మహేశ్వరి,లతశ్రీ,సోమశేఖర్ రెడ్డి,విద్యాసాగర్, దినేష్ రాజు,రమీజా,లక్ష్మీపార్వతి, తదితరులు పాల్గొన్నారు.



# యోగాతో మంచి ఆరోగ్యం



**వీరబల్లి,మేజర్న్యూస్ :** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా వీరబల్లి మండలం ఓదివీడు గ్రామంలో జరిగిన యోగ కార్యక్రమంలో వీరబల్లి మండలం టిడిపి అధ్యక్షుడు భానుగోపాల్ రాజు, మండల తహసిల్దార్ ఖాజాబీ పాల్గొని ప్రతిరోజు యోగా చేయడం వలన కలిగే లాభాలు యోగా యొక్క విశిష్టతను తెలియజేసి ప్రజలకు అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు, రెవెన్యూ అధికారులు వీఆర్వో శివ, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## ఆర్ఐగా శ్రీనివాసులు నాయక్ బాధ్యతలు స్వీకరణ



**సంబేపల్లి, మేజర్న్యూస్:** సంబేపల్లిమండల రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా బుక్కె శ్రీనివాసులు నాయక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సుండుపల్లి తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐగా పనిచే స్తూ డిప్యూటేషన్ పై సంబేపల్లికు వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఆర్ఐ రవికుమార్ ఆర్డీవో ఆఫీస్ కు బదిలీ పై వెళ్లారు. ఆయన స్థానంలో శ్రీనివాసులు నాయక్ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆర్ ఐ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## ఎల్.ఎల్.ఎమ్ లా సెట్లో రాష్ట్ర రెండవ ర్యాంకు సాధించిన ఒంటిమిట్ట విద్యార్థిని



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట 2024-25 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఎల్.ఎల్.ఎం లా సెట్ పరీక్ష ఫలితాలు గురువారం వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో 108/120 మార్కులు సాధించి రాష్ట్రంలోనే 2వ ర్యాంకు సాధించింది మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని యనమల లోకేశ్వరి అనే విద్యార్థిని. ఈమె ఇటీవల వైజాగ్ లోని సెంట్రల్ నెల్సర్ దామోదరయ్య, సంజీవయ్య యూనివర్సిటీ లో మాస్టర్ ఆఫ్ లా సీటు సాధించింది. ఈమెకు తల్లిదండ్రులు యనమల వెంకటరమణ మరియు సుధామణి అభినందనలు తెలిపారు.

**విలేఖరులు కావలెను**

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664